ప్రకాశం జిల్లా తేది:15.08.2022

ప్రకాశం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నందు ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పోలీసు పరేడ్ గ్రౌండ్ లో ఆగస్టు 15న ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీ మేరుగు నాగార్జున గారు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. ఈ వేడుకులకు జిల్లా కలెక్టర్ శ్రీ  ఏ.ఎస్. దినేష్ కుమార్ IAS గారు, జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ IPS గారు, ప్రకాశం జిల్లాకు చెందిన  ఉన్నత అధికారులు మరియు రాజకీయ ప్రముఖులు అందరూ పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు హాజరై ప్రకాశం జిల్లా పోలీస్ సిబ్బందికి, విచ్చేసిన ప్రజలకు, పాత్రికేయులకు, యావన్మందికి 76 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.

అనంతరం జిల్లా ప్రగతిని, అభివృద్ధి పనులు మరియు ప్రజల సంక్షేమాన్ని ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు మంత్రి గారు తన సందేశంలో వివరించారు. ఈ వేడుకలో టంగుటూరి ప్రకాశం పంతులు గారి మనుమడు శ్రీ గోపాల కృష్ణ గారు, రిటైర్డ్ ఆర్మీ జవానులు, దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారి కుటుంబ సభ్యులను మంత్రిగారు ఘనంగా సత్కరించారు.

అదే విధంగా వివిధ ప్రభుత్వ శాఖలు అభివృద్ధిని తెలుపుతూ, ప్రత్యేకంగా తయారు చేసిన శఖటాలును ప్రదర్శించారు. అనంతరం, వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించారు.

పోలీస్ గ్రౌండ్ నందు ప్రకాశం జిల్లా స్వాట్ (SWAT) టీం శాంతి భద్రతల పరిరక్షణలో, ప్రజల ప్రాణాలను కాపాడుటలో తమ విన్యాసాలను మాక్ డ్రిల్స్ ద్వారా ప్రదర్శించినారు. Room Intervention: తీవ్రవాదులు గానీ, అతివాదులు గానీ ముఖ్యమైన ప్రజాప్రతినిధులను మరియు విఐపిలను ఏదైనా ప్రాంతంలో బంధించినప్పుడు మన స్వాట్ కమాండో రంగంలోకి దిగి సురక్షితంగా ప్రముఖలను ఎలా కాపాడుతారో అనే దానిని ఈ డెమో ద్వారా అద్భుతంగా ప్రదర్శించారు. ఈ ప్రదర్శన వీక్షకులను ఎంతోగాను  ఆకట్టుకుంది. జాతీయ సమైక్యతను వివరిస్తూ విద్యార్థులు ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

పోలీసుశాఖ అధికారులకు, సిబ్బందికి పోలీసు సేవా పతకాలను మంత్రి వర్యులు ప్రదానం చేశారు. విధుల్లో ప్రతిభ కనబర్చిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి మంత్రి గారు ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి బూచేపల్లి వెంకాయమ్మ, ఎం.పి. శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారులు, జిల్లా పోలీస్ అధికారులు, ప్రముఖులు, చిన్నారులు మరియు తదితరులు పాల్గొన్నారు.




ENCE
DAY







